# అనుకోకుండా

స్వాతి కుమారి బండ్లమూడి



**మ్యూజింగ్:** అనుకోకుండా (3)

**రచన:** స్వాతి కుమారి బండ్లమూడి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: మే 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2436

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# అనుకోకుండా (3)

జ్ఞానమా? ఇంకా దొరకలేదు.

ఏవో ఎడతెగని ఏడుపులు మాత్రం దారాల్లా సాగుతూనే ఉంటాయి. వాటిని అలముకుని ఒక తేలికైన దేహం. చినుకు తగిలితే బొంగరంలా తిరుగుతూ ఈకలు రాల్చుకునే దేహం. పిట్టనని తెలుసుకోక ఎప్పుడో చలికాలంలో నత్తగుల్లలో నిద్రపోయినందుకు, అతుక్కుపోయిన రెక్కలు ఎవరికీ కనపడక 'ఎగిరెగిరి నడుస్తావెందుకుని' నిలదీసినప్పుడల్లా, సంజాయిషీ తోచక మరింతగా మట్టిలోకి కూరుకుపోవడం తప్పదని.. తెలుస్తూనే ఉంటుంది.

ఐనా అప్పుడప్పుడూ ఆకాశాలు దిగొస్తాయి, ఎంతాకలేసినా ముక్కుతో చుక్కల్ని పొడుచుకు తినడం వీలుకాదుగా! ఎవరైనా నిద్రలేస్తే తిరిగెళ్ళిపోతాయని చప్పుడవ్వకుండా ఎంతసేపు ఊపిరాపుకుంటాం?

మళ్ళీ ఇంకోసారి దేహం గురించే – ఈకలగూడు లోపల ఎక్కడో 'ఇది ఇలా కాదని' వణికే గుండె గురించే. నొప్పెలానూ తప్పదు కానీ, వెన్న పూస్తున్న వేళ్లమీద ఎప్పుడూ పచ్చిగా ఉండే మచ్చల గురించే..

కాదనను, ఉంటాయి కోపాలు. ఇవ్వకపోయినా తీసుకున్న మాటల్ని మీరక తప్పకపోవడాలూ. నిన్నంతా వెన్నెల్లో ఉన్నసంగతి గుర్తులేనట్టే పైకి చూడకుండా తలుపేసుకుని నిద్రపోయినట్టు నటించడాలూ.

చెప్పు మరి. ఏం చేద్దాం ఇందాకటి ఆకాశాల్ని?

'బరువుగా ఉంటే చుక్కలన్నీ దులిపేసుకో. చందమామెవరో నాకు తెలీదు' అని బుకాయించి పంపేద్దామా?

మరోసారి వర్షం పడితే – బొంగరాలని మాత్రం తడపొద్దని కూడా ఇప్పుడే చెప్పేస్తే...

ఏడుపు దారాల్ని తెంపేద్దాంలే – ఎలానూ జ్ఞానం ఇంకా దొరకలేదుగా!

★

For Latest Telugu Books - Visit now:
Kinige
.com